క్లుప్తంగా

యాంటి లార్వా స్ప్రేయర్ల అందజేత



ఆర్మూర్‌టౌన్: మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి శుక్రవారం చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్యశ్రీనివాస్ యాంటి లార్వా స్ప్రేయర్లను అందజేశారు. వర్షాకాలంలో దోమల లార్వా వృద్ధి చెందకుండా మున్సిపల్ పరిధిలోని 6 జోన్లకు యాంటి లార్వా స్ప్రేయర్లను అందజేశారు. మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల్లో దోమల బెడదను అరికట్టేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రాజు, కౌన్సిలర్ ఆకుల రాము, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మోదీ దేశ రైతాంగానికే గర్వకారణం

ఆర్మూర్: రైతులకు అండదండగా నిలుస్తూ మూడో పర్యాయం అధికారంలోకి వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోని రైతాంగానికే గర్వకారణమని కిసాన్ మోర్చా నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ నూతుల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇస్సాపల్లి శివారులో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో ప్రధాని మోదీ చిత్రపటానికి రైతులు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. దేశ వ్యాప్తంగా 14 పంటలకు రూ. వంద నుంచి రూ.9,080 వరకు గిట్టుబాటు ధరను పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవీపేట: మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రకుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, సాయారెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, నవీన్‌రాజ్, కోటిరెడ్డి, భగవాన్, చల్లా రవీందర్, గోపాల్, వసంత్, సంజీవ్‌రెడ్డి, మూస, బాబు తదితరులు పాల్గొన్నారు.

మడిగెలకు టెండర్ నిర్వహించాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్సిపాలిటీకి చెందిన మడిగెలకు టెండర్ నిర్వహించాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహా రెడ్డి, నాయకులు కమిషనర్ రాజుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అలాగే జంబి హనుమాన్ ఆలయం పక్కన గల మడిగెలకు సైతం ఓపెన్ టెండర్ నిర్వహిచాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ద్యాగ ఉదయ్, ఆకుల శ్రీనివాస్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ



రుద్రూర్: పొతంగల్ మండల కేంద్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో 'ఏక్ పేడ్ మా కా నామ్ – అమ్మ పేరుతో ఒక మొక్క' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు శుక్రవారం పలువురికి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రకాశ్ పటేల్, శ్రీనివాస్, రాజగౌడ్, మర్కంటి లింగం, గడ్డమీది నరేశ్, పైడి రాజశేఖర్ రెడ్డి, భజరంగ్, వెంక గౌడ్, మక్కన్న, జగదీశ్, నయిమొద్దీన్, భరత్, సాయి పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రల పంపిణీ

రుద్రూర్: జాతీయ నూలి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, కేజీబీవీల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను శుక్రవారం వేశారు. ఉమ్మడి కోటగిరి మండలంలో ఇప్పటివరకు 87శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్టు మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ వెల్లడించారు. ఉమ్మడి మండలంలో మొత్తం13140 గాను 11392 మంది పిల్లలకు మాత్రలు అందించినట్లు పేర్కొన్నారు. మాత్రలు వేసుకోని వారు స్థానిక ఆరోగ్య కేంద్రంలో తీసుకోవాలని సూచించారు.

ఘనంగా పీవీ నరసింహారావు జయంతి

పెర్కిట్: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ.. బహుభాష కోవిదుడు పీవీ నరసింహారావు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీలింగ్ యాక్టు ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి భూమి అందేలా చూశారన్నారు. నాయకులు న్యాలకంటి శంకర్, జిమ్మి రవి, కొక్కెర భూమన్న, అజ్జు బాయ్, సుంకె శ్రీనివాస్, నటరాజ్, లింబాద్రి, ఫయాం పాల్గొన్నారు.

సీఐకి సన్మానం

భీమ్‌గల్: మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ నవీన్ కుమార్‌ను దళిత ఐక్య సంఘటన కమిటీ సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఇటీవల బెజ్జోరాలో జరిగిన ఘటనపై చర్యలు తీసుకోవాలని సీఐను కోరారు. కాంతయ్య, గడాల ప్రసాద్, రాజేందర్, బట్టు అనిల్, సభ్యులు పాల్గొన్నారు.

సర్వే అంతా బూటకమేనా!

- సర్వే చేపట్టి మిన్నకుండిపోయిన అధికారులు
- దత్తాపూర్ చెరువుకు హద్దులు నిర్ణయించని సర్వేయర్
- కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపణలు



చెరువు ఎఫ్‌టీఎల్‌ను గుర్తించడానికి సర్వే చేస్తున్న అధికారులు (ఫైల్)

డొంకేశ్వర్: దత్తాపూర్ పెద్ద చెరువును కాపాడే విషయంలో అధికారులంతా కలిసి నాటకం ఆడుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆక్రమణకు గురవుతున్న శిఖం భూమిని కాపాడాలని గ్రామస్తులు ఫిర్యాదు చేస్తే రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు అనుకూలంగా పని చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే సర్వే నిర్వహించిన అధికారులు సర్వే రిపోర్టును ఇంత వరకు బహిర్గతం చేయలేదు. దీనికి తోడు చెరువుకు హద్దులు పెట్టే విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. దీంతో తెర వెనుక ఏదో జరుగుతోందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు ఎవరికి కొమ్ము కాస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. స్థానికంగా సమస్యను పరిష్కరించకపోతే కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

దత్తాపూర్ పెద్ద చెరువు డొంకేశ్వర్ మండలంలోనే అతి పెద్దది. 485 సర్వే నంబరులో దీని విస్తీర్ణం 106 ఎకరాలు ఉంది. అయితే, శిఖం భూమి పరిధిలో అక్రమంగా మొరం తవ్వకాలు, నిర్మాణాలు, పొలాలు సాగు చేస్తున్నారని గ్రామస్తులు పది రోజుల క్రితం తహసీల్దార్ వెంకటరమణకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. గ్రామస్తుల ఫిర్యాదుతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మరుసటి రోజే సర్వే చేపట్టారు. ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ ఆటో లెవల్ మిషన్‌తో చెరువు పూర్తి ఎఫ్‌టీఎల్‌ను గుర్తించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఆక్రమణలు జరిగినట్లు ఆయన ప్రాథమిక అంచనాకు వచ్చారు. చెరువు శిఖం 106 ఎకరాలు ఉండగా, దానికి ఎఫ్‌టీఎల్ సామర్థ్యం మాత్రం 155 ఎకరాల వరకు ఉందని 2020–21లో చేపట్టిన సర్వే రిపోర్టులో ఉంది. ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన స్పష్టమైన రిపోర్టు ఉండగా రెవెన్యూ సర్వేయర్ మాత్రం తన సర్వే రిపోర్టును ఇంత వరకు ఇవ్వలేదు. పోనీ హద్దులైనా నిర్ణయించారా అంటే అది చేయడం లేదు. ఈ విషయమై అడిగినప్పుడల్లా నాన్చుడు దోరణి అవలంభిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులను సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికారులు మిన్నకుండిపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అధికారుల తీరు చూస్తుంటే ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నారనే నింద వారిపై పడే పరిస్థితి కనిపిస్తోంది. ఇలాంటి మచ్చ పడకముందే సర్వే రిపోర్టును బయటపెట్టి చెరువుకు హద్దులు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

> **త్వరలో హద్దులు నిర్ణయిస్తాం**
>
> ఇరిగేషన్ అధికారులను సమన్వయం చేసుకుని త్వరలోనే దత్తాపూర్ పెద్ద చెరువుకు హద్దులు నిర్ణయిస్తాం. సర్వే రిపోర్టుపై గ్రామస్తులు ఎలాంటి అనుమానాలు పడాల్సిన అవసరం లేదు. ఎవరికి తల వంచకుండా పని చేస్తాం.
>
> – వెంకటరమణ, తహసీల్దార్, డొంకేశ్వర్

ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్య



మోర్తాడ్‌లో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న డీఐఈవో రవికుమార్

మోర్తాడ్/ ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన విద్య అందుతోందని డీఐఈవో రవికుమార్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు, నోట్ బుక్స్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం కళాశాలను సందర్శించి తరగతుల నిర్వహణ, అడ్మిషన్ల గురించి ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులతో మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు డీఐఈవో రవికుమార్ పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం గతేడాది ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య ప్రోత్సాహకంగా విద్యార్థికి రూ.4,500 నగదుతో పాటు దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు స్వర్ణ, రవి, చంద్రశేఖర్, రవి, నరేశ్, సుభాష్, చంద్రమోహన్, గంగాధర్, శ్రీనివాస్, రమేశ్, సురేశ్, సంతోష్, దేవదాస్, లక్ష్మి, భూపాల్, గంగారాం, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

పెర్కిట్: ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్యశ్రీనివాస్ అన్నారు. పెర్కిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాంలు, నోటుబుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్‌ఎం శ్రీనివాస్, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ మున్ను, కౌన్సిలర్లు లిక్కి శంకర్, జహీర్ అలీ, వీడీసీ అధ్యక్షుడు దేవేందర్, సత్యం, బుచ్చన్న, తారా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ పర్వీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

పెర్కిట్: పెర్కిట్ శివారు గ్రామమైన కొటార్మూర్ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీడీసీ అధ్యక్షుడిగా డిష్ గంగాధర్, కోశాధికారిగా మామిడి ఏలియా, కార్యదర్శిగా నాగుల శ్రీధర్ గౌడ్, సభ్యులుగా గైని చిన్న గంగాధర్, దొంద నాగ రాములు, కొప్పుల చింటు, కొండ లింబా గౌడ్, లక్కారం పెద్ద నారాయణ, జక్కుల శ్రీకాంత్, బాలకృష్ణ, శేఖర్, నర్సయ్య, పలువురు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని గ్రామస్తులు అభినందించారు.

నిధులు విడుదల చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

మోర్తాడ్: బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా విదేశీ విద్యా పథకం కింద చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను మంజూరి చేయడం లేదని బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ప్రతినిధులు వెల్లడించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమాఖ్య ఉపాధ్యక్షుడు కుల్కర్ని ప్రవీణ్‌కుమార్, మహిళా ప్రధాన కార్యదర్శి గాయత్రి మాట్లాడారు. ఎంతో మంది స్కాలర్ షిప్ వస్తుందనే నమ్మకంతో తమ పిల్లలను విదేశాలకు పంపించి చదవిస్తున్నారని తెలిపారు. అప్పులు చేసి అవస్థలు పడుతున్నారని వాపోయారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి నిధులను విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సమాఖ్య ప్రతినిధులు కనకపురం సౌమ్య, విజయ్ కుమార్, డాక్టర్ జయంత్, మెడిచర్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

డొంకేశ్వర్‌లో వారసంత వేలం

డొంకేశ్వర్: డొంకేశ్వర్ వారసంత వేలం శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగింది. జీపీ స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఎంపీవో కిరణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. డొంకేశ్వర్‌కు చెందిన చింత ప్రశాంత్ రూ.89,500లకు వేలం దక్కించుకున్నారు. తొమ్మిది నెలల వరకు ఈ వేలం వర్తించనుంది. పంచాయతీ కార్యదర్శి శేఖర్‌గౌడ్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

నందిపేటలో..

నందిపేట: నందిపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం తైబజార్ వేలం నిర్వహించారు. 2024–25 ఏడాదికి సంబంధించి వార సంత, రోజు వారి సంత వేలం చేపట్టారు. ఇందులో వార సంతను నవీపేట్‌కు చెందిన ఎండీ మజర్ రూ. 6లక్షల75వేలు, రోజు వారి సంతను నందిపేట్‌కు చెందిన ఎండీ సల్మాన్ రూ. 1లక్ష35వేలకు వేలం దక్కించుకున్నట్లు ఎంపీవో కిరణ్ కుమార్ తెలిపారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి: మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో వారాంతపు సంతను శుక్రవారం వేలం నిర్వహించారు. వేలంలో నవీపేటకు చెందిన మజారొద్దీన్ రూ.4లక్షల40వేలకు వేలం దక్కించుకున్నాడు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, గ్రామ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యం



కమ్మర్‌పల్లి: 2025 ఏడాది లోపు క్షయ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యమని చౌట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుప్రియ పేర్కొన్నారు. పీహెచ్‌సీలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లకు క్షయ వ్యాధిని నిర్మూలించే బీసీజీ టీకాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఆగస్టు నెల నుంచి వ్యాక్సినేషన్ ప్రారంభమవుతుందని తెలిపారు. డాక్టర్ సంతోష్, టీబీ జిల్లా కోఆర్డినేటర్ రవిగౌడ్, హెచ్‌ఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

పెర్కిట్: పిప్రి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రబలే వ్యాధులపై అంగన్‌వాడీ టీచర్లకు సూపర్‌వైజర్ వెంకటరమణమ్మ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఫార్మేషన్ రోడ్డుకు భూమి పూజ



నవీపేట: నవీపేట శివారులో రూ. 5 లక్షల సీడీపీ నిధులతో నిర్మించనున్న ఫార్మేషన్ రోడ్డుకు కాంగ్రెస్ నాయకులు, రైతులు శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయరెడ్డి, రాజ్‌రాంకుమార్‌గౌడ్, భగవాన్, గోపాల్, కోటిరెడ్డి, రవీందర్, నవీన్‌రాజ్, సంజీవ్‌రెడ్డి, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

బోధన్‌లో అక్యుప్రెషర్ శిబిరం

బోధన్‌టౌన్: పట్టణంలోని లయన్స్ కంటి ఆస్పత్రిలో శుక్రవారం రాజస్థాన్ వైద్యులు అక్యుప్రెషర్ శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వేమూరి లక్ష్మి ప్రారంభించారు. అక్యుప్రెషర్ చికిత్స నేచర్ పద్ధతికి చెందిందని జోద్పూర్ వైద్యులు జితిందర్, ప్రమోద్ తెలిపారు. ఈ శిబిరం ఏడు రోజులు నామ మాత్రపు ఫీజుతో కొనసాగుతుందన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బసవేశ్వర్‌రావు, కొడాలి కిశోర్‌కుమార్, శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, ఐఆర్ చక్రవర్తి, సభ్యులు శ్రీనివాస్ రాజు, సాయిబాబాగౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వారంలో ఒక రోజు డ్రైడేగా పాటించాలి



భీమ్‌గల్: దోమల నివారణకు వారంలో ఒక రోజు డ్రైడేగా పాటించాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని పురాణిపేట్, పల్లికొండ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే–డ్రైడే కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. ప్రజలు తమ ఇళ్లల్లో నీటి నిలువలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం సీజనల్ వ్యాధుల గురించి కారోబార్‌లకు అవగాహన కల్పించారు.

3న క్యాంపస్ నియామకాలు

బోధన్‌టౌన్: బోధన్‌లోని ఉషోదయ డిగ్రీ కళాశాలలో జూలై 3న క్యాంపస్ నియామకాలు నిర్వహించనున్నట్లు ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్, సూర్య ప్రకాశ్, డైరెక్టర్ దుష్యంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలోని టాస్క్ ఆధ్వర్యంలో ఈ క్యాంపస్ నియామకాలు ఉంటాయన్నారు. 2022–24 విద్యా సంవత్సరం పాసైన బీఏ, బీకాం, బీఎస్సీ, బీసీఏ, ఎంబీఏ, బీఈ, బీటెక్ విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని బోధన్ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



బోధన్‌టౌన్: ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీటీసీ కౌన్సిలర్ రాజన్న అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాయి ఆదర్శ యువతి మండలి, నెహ్రూయువజన కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, వ్యాధి సోకిన వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు పద్మాసింగ్, కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్ బాబు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



రెంజల్: మండలంలోని దూపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మీ కోసం మేము స్వచ్ఛంద సంస్థ సభ్యులు నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రఘుపతి లక్ష్మయ్య, ఎంఈవో గణేశ్‌రావు, పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమలింగంగౌడ్, సాయరెడ్డి విద్యార్థులకు అందించారు. మాజీ సర్పంచ్ బాబులు, ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకటలక్ష్మి, సంస్థ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



వేల్పూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బీమజమున అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగింపునకు రావడంతో ఐదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. వివిధ శాఖలపై అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు. మండల పరిషత్ కార్యాలయం తరపున జెడ్పీటీసీ భారతిరాకేశ్‌చంద్ర, ఎంపీపీ బీమజమున, వైస్ ఎంపీపీ బోజపల్లి సురేశ్, ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలకిషన్, అధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ధ్యానంతో ఆత్మజ్ఞాన సాక్షాత్కారం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

పెర్కిట్: ధ్యానంతో ఆత్మజ్ఞాన సాక్షాత్కారం కలుగుతుందని జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ శ్రావణ్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం శ్రీ నవనాథ సిద్ధేశ్వర పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం, పిరమిడ్ మెడిటేషన్ చానల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రీజీ ధ్యాన మహాయజ్ఞం కార్యక్రమానికి విఠల్ రావు హాజరై ప్రారంభించారు. నిత్యం ధ్యానం చేస్తే మానసిక ఉల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో పీఎంసీ మేనేజింగ్ ట్రస్టు చైర్మన్ సేతు బాలకృష్ణ, సాయి కృష్ణా రెడ్డి, తిరుమల గంగారం, నల్ల గంగారెడ్డి, అమరవాజీ శ్రీనివాస్, బొడ్డు దయానంద్, మామిడి లక్ష్మా రెడ్డి, నారాయణ, రాజారాం, గంగామోహన్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

బోధన్‌లో బోనాల పండుగ



బోధన్‌టౌన్: పట్టణంలో గంగపుత్ర సంఘం సభ్యులు బోనాల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోనాలను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గంగపుత్ర సంఘం ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

దర్గాలో పూజలు

రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్) అటవీ ప్రాంతంలో గుట్టపై ఉన్న ఖాజా షరీఫ్ నవాజ్ దర్గా వద్ద గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏడాది దర్గా వద్దకు వెళ్తే వర్షాలు కురుస్తాయన్న నమ్మకంతో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వెళ్తామని కమిటీ అధ్యక్షుడు రెంజర్ల గంగారం అన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ కార్యదర్శి గంగలి రాములు, ఆశం రాము, కమ్మరి లక్ష్మణ్, శానం కపిల్, పట్టెపు శివరాం, మూడ పోశెట్టి, అత్మూరి పెద్ద సాయిలు, షేక్ నిజాం తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం



చందూర్‌లో జలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు



బొప్పాపూర్‌లో..

రుద్రూర్/ వర్ని(చందూర్): మండలంలోని బొప్పాపూర్‌లో గ్రామ దేవతలకు శుక్రవారం జలాభిషేకం నిర్వహించారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కందకుర్తి త్రివేణి సంగమం నుంచి గంగాజలాలు తీసుకొచ్చి గ్రామంలోని హనుమాన్, గజ్జలమ్మ, పోచమ్మ ఆలయాలకు వెళ్లి జలాభిషేకం చేసి పూజలు చేపట్టారు. గ్రామ కమిటీ కమిటీ అధ్యక్షుడు పట్ల సురేశ్, జెడ్పీటీసీ సరోజి గంగారాం, సురేందర్, లచ్చయ్య, దత్తాత్రి, గంగారాం పాల్గొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని చందూర్ మండల కేంద్రంలో గ్రామస్తులు గ్రామ దేవతలకు జలాభిషే కం చేశారు. గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



కమ్మర్‌పల్లి: కోనసముందర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో గడిచిన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక అమ్మ ఒడి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతిభా పురస్కారాలు అందజేసింది. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. సేవా సంస్థ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, సాగర్, కుమ్మరి శ్రీకాంత్, సూర సంతోష్, సూర సంజీవ్, గంగాధర్, నవీన్, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్‌-1 –	కల్కి ఏడి–2898 (తెలుగు) – 9.30, 4.15, 11.00 మహారాజ (తెలుగు) – 1.15, 8.00
స్క్రీన్‌-2 –	కల్కి ఏడి–2898 (తెలుగు) – 8.00, 11.45, 3.30, 7.15, 11.00
స్క్రీన్‌-3 –	కల్కి ఏడి–2898 (తెలుగు) – 10.05, 1.50, 5.35, 9.20
స్క్రీన్‌-4 –	కల్కి–2898 (తెలుగు) – 11.05, 2.50, 6.35, 10.20

రక్తదానంపై అపోహలను తొలగించాలి



రక్తదానం చేస్తున్న యువతీయువకులు

నిజామాబాద్‌నాగారం: రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రముఖ వైద్యులు బొద్దుల రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. జమాల్పూర్ విఠల్ వ్యాస్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం దివంగత జర్నలిస్టు విఠల్ వ్యాస్ 4వ వర్ధంతి సందర్భంగా నిజామాబాదు రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రాజేంద్ర ప్రసాద్ హాజరై మాట్లాడారు. ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చన్నారు. షుగర్ కంట్రోల్ ఉన్న వారు సైతం రక్తదానం చేయవచ్చన్నారు. 15 మంది యువతీ, యువకులు రక్తదానం చేశారు. డాక్టర్లు ధన్‌పాల్ వినయ్, శ్రీశైలం, భరత్, సొసైటీ అధ్యక్షుడు జమాల్పూర్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీజర్ల అందజేత

ఎడపల్లి: మండల కేంద్రంలోని పలు గ్రామాలకు లయన్స్‌క్లబ్ సభ్యులు 18 ఫ్రీజర్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ గవర్నర్ లక్ష్మి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో వీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు చైర్మన్ నాగరాజు, ప్రతినిధులు బసవేశ్వరరావు, కొడలి కిశోర్, శ్రీనివాసరావు, సూర్యనారాయణ, ప్రకాశ్ రావు, ప్రతినిధులు పాల్గొన్నారు.